# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తిమ్మాజిపేట, నవంబర్ 19 : జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వద సభకు మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరిలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి స్వచ్ఛందగా ఆటో, కార్లు, బైక్‌లు, ఇతర వాహనాల్లో సభకు తరలారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. మండలం నుంచి దాదాపు 10 వేలకు పైగా తరలివెళ్లినట్లు నాయకులు తెలిపారు.



తెలకపల్లి నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న మండల నాయకులు

**తెలకపల్లి నుంచి..**

తెలకపల్లి, నవంబర్ 19 : మండలం నుంచి ఆదివారం జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ పాల్గొన్న ప్రజాఆశీర్వాద సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జనం భారీసంఖ్యలో తరలివెళ్లారు. గత కొద్ది రోజులుగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. గెలుపు సులువే కాని మెజార్టీ కోసమే ఆరాటం అని పలువురు నాయకులు, అంటున్నారు.

**బిజినేపల్లి నుంచి..**

బిజినేపల్లి, నవంబర్ 19 : మండలంలోని ఆయా గ్రామాలు తండాల నుంచి ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభకు తరలివెళ్లారు. ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం హాజరయ్యారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వేలాదిగా ఆటోలు, జీపులు, డీసీఎంలు, ట్రాక్టర్లు, బస్సులలో తరలివెళ్లారు. వాహనాలను గులాబీ తోరణాలు జనాలకు అలంకరించి పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ స్వాతికిరణ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాలరాజుగౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రాల్గొన్నారు.



బిజినేపల్లి నుంచి నాగర్‌కర్నూల్‌కు తరలుతున్న కార్యకర్తలు

# గ్రామాల్లో హోరుగా బీఆర్ఎస్ ప్రచారం



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే మర్రి

బిజినేపల్లి, నవంబర్ 19: మండలంలోని గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని మంచి పథకాలను అందుబాటులోకి తెచ్చి అభివృద్ధి చేయనుందని వివరించారు. రైతాంగానికి పెద్ద పీట వేసి సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించడమే కాకుండా పంటలకు సాగునీరు రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నామన్నారు. గడపగడపకూ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. కాబట్టి మూడోసారి మర్రిజనార్దన్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొదని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట,నవంబర్ 19 : మండలంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో ఆదివారం ఉదయం దాదాపు అన్ని గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. సీఎం కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. నాగర్‌కర్నూల్‌లో మర్రిజనార్దన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ అమలు చేసే కార్యక్రమాలు తెలియజేశారు. రైతుబంధు, ఆసరా పింఛన్ల పెంపు, పేదలకు ఉచితబీమా, రూ.400 సిలిండర్, మహిళలకు ఆర్థిక భరోసా తదితర పథకాలను తెలియజేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పాల్గొన్నారు.



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



అప్పాజిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్‌లో చేరిక**

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 : మున్సిపల్ పరిధిలోని 18వవార్డు మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ లక్ష్మయ్య 50 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మర్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకుముందు ఎమ్మెల్యేను లక్ష్మయ్య దంపతులు శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబురావు, రమేశ్, రాజగౌడ్ పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి రెండోవిడుత శిక్షణ తరగతులు

■ **కలెక్టర్ ఉదయ్ కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 : జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలతో పాటు కల్వకుర్తి, జడ్చర్ల, నియోజకవర్గాలకు ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పీవోలు, ఏపీవోలకు మాస్టర్ ట్రైనర్లతో రెండోవిడుత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ట్రైనింగ్ నోడల్ అధికారి నర్సింగరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పత్యానాయక్, మాస్టర్ ట్రైనర్లతో చర్చించి ట్రైనింగ్ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఆయా నియోజకవర్గాల్లోని 826 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించే 3964 మంది సిబ్బందికి రెండోవిడుత శిక్షణ నిర్వహించాలని, ఆయా శిక్షణ తరగతుల కేంద్రం వద్దే పోస్టల్ బ్యాలెట్ వినియోగం సదుపాయం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ సమయంలో అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది ఎవరైనా ఎన్నికల శిక్షణ విధులకు గైర్హాజరైతే ఎన్నికల విధుల ఉల్లంఘన పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 21, 22, 25వ తేదీల్లో ఆయా ప్రాంతాల్లో సిబ్బందికి రెండోవిడుత శిక్షణ తరగతులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నోడల్ అధికారి నర్సింగ్‌రావు వివరించారు.

**చెంచుపెంటలో 9 పోలింగ్ కేంద్రాలు**

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 : జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచుపెంటల్లోని ఓటర్ల సౌలభ్యం కోసం 9 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతిపౌరుడు ఓటు హక్కును సౌలభ్యంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అమ్రాబాద్, లింగాల మండలాల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో చెంచుపెంటల్లోని చెంచుపెంటలో అనువైన మౌలిక వసతులు కల్పించి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

## మద్యం విక్రయాలపై నిఘా ఉంచాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 : ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీచేసే అవకాశాలు ఉండడంతో ఎక్సైజ్‌శాఖ తనిఖీ బృందాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు భేరారాం చౌదరి అధికారులకు సూచించారు. జిల్లాలోని 67 మద్యం దుకాణాలపై పటిష్టంగా తనిఖీలు చేయాలనిఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని మద్యం దుకాణాలకు సరఫరా అయ్యే తిమ్మాజిపేట తెలంగాణ బేవరిస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిపో కొల్లాపూర్ నియోజకవర్గానికి వనపర్తి జిల్లా నుంచి సరఫరా అయ్యే డిపోలపై నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు.

## షష్టిపూర్తి ఘనంగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 19 : పెండ్లి సాధారణంగా జరగాలి షష్టి పూర్తి ఘనంగా జరగాలని సత్యసాయి సేవాదళ్ కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ అన్నారు. ఆదివారం భగవాన్ సత్యసాయిబాబా 98వ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా సేవా దళ్ వారిచే ఆదివారం నాడు ట్యాంక్‌బండ్ సమీపంలోని భగవాన్ సత్యసాయిబాబా మందిరంలో ఘనంగా సామూహిక షష్టిపూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి మహిళా సేవాదళ్ వారిచే 23 మంది దంపతులకు నూతన పట్టు వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో అర్చకులు రాజశేఖరశర్మ, ఎలిమె ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## అదుపుతప్పి పోలీస్ వాహనం బోల్తా

■ ఇద్దరి పరిస్థితి విషమం ■ మహబూబ్‌నగర్‌కు తరలింపు



బోల్తాపడిన పోలీస్ వాహనం

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 : పోలీస్ వాహనం బోల్తాపడి ముగ్గురు మహిళా హోంగార్డులు తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన జయంతి, మదనాపూర్‌కు చెందిన మంజుల, మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన అన్నపూర్ణలు కొల్లాపూర్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి ఆశీర్వాద సభ బందోబస్తు విధులు ముగించి పోలీస్ ఇన్నోవా వాహనంలో ఆర్ఎస్సై శివాజీ, డ్రైవర్ తిరుపతినాయక్‌లు నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో దేశిటిక్యాల శివారులో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. దీంతో జయంతి, మంజుల, అన్నపూర్ణలకు డ్రైవర్ తిరుపతయ్యకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వాహనం నుంచి వారిని బయటకు తీసి ఆటోలో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. జయంతి, మంజులకు తీవ్రంగా, డ్రైవర్ తిరుపతినాయక్, అన్నపూర్ణ స్వల్పంగా గాయపడ్డారు. విషమంగా ఉన్న జయంతి, మంజులను ఉండడంతో మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఇదిలావుండగా హోంగార్డు జయంతి ఏడాది కూ తురు వెంట ఉండడంతో బాలికకు సైతం స్వల్ప గాయలయ్యాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434. NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794